క్లుప్తంగా

ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలి

మరికల్: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియల్ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఏబీవీపీ నాయకులు బన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ స్థానికగా ఇంటర్ కళాశాల లేకపోవడంతో మండలం నుంచి దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకుంటున్నరన్నారు. అదే మండలకేంద్రంలో కళాశాలను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాకేష్, రాయుడు, బాలరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో విషజ్వరాలు దూరం



నారాయణపేట టౌన్: ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ నర్సయ్య సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు వార్డులలో పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. అదే విధంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి మురికి కాల్వలలో పేరుకుపోయిన మురుగును తీయించారు. అనంతరం మాట్లాడుతూ.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవన్నారు. నారాయణపేటను స్వచ్ఛ పట్టణంగా తీర్చి దిద్దడంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు.

పందుల బెడద నుంచి రక్షించాలి



మాగనూర్: వడ్వాట్ గ్రామంలో పందులతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి చెందిన పందుల పెంపకందారులు కొందరు పందులను గ్రామంలో వదిలేస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామంలో ఇళ్ల మధ్య పందులు సంచరిస్తుండడంతో దోమలు విజృంభించి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని వాపోతున్నారు. అంతేగాక దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులను గ్రామానికి దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

బస్సులు నడపాలంటూ విద్యార్థుల రాస్తారోకో



ఆత్మకూర్: ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేస్తూ నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని తమ గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సులను నడపాలంటూ మూలమల్ల గ్రామస్తులు, విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం గ్రామం మీదుగా వచ్చిన ఆర్టీసీ బస్సు అడ్డుకుని నిరసన తెలిపారు. మస్తిపురం రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో గద్వాలకు వెళ్లే బస్సులు మూలమల్ల మీదుగా నడుస్తున్నాయని కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తమ గ్రామం గుర్తుకు రావడం విచారకరమని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిత్యం తమ గ్రామం మీదుగా బస్సులను కొనసాగించాలని గద్వాల డీఎంకు విన్నవించుకున్నారు.

వయోజన విద్యపై శిక్షణ కార్యక్రమం

కృష్ణా: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు, గ్రామ వీఓఏలకు వయోజన విద్యకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నిజాముద్దీన్, ఏపీఎం బస్వరాజ్‌లు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన ఉల్లాస్‌లో భాగంగా ప్రతి గ్రామంలో వయోజనులకు విద్యను ఏ విధంగా అందించాలనే అంశంపై ఒక్క రోజు శిక్షణ అందించారు. అనంతరం వయోజనుల విద్యకు సంబంధించిన బుక్స్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిశోర్‌కుమార్, గోపాల్, రాఘవేంద్ర, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



పశుపోషకులకు ప్రోత్సాహకం

- పశువైద్య కేంద్రాల్లో పశుగ్రాసం విత్తనాల పంపిణీ
- 75 శాతం రాయితీతో అందజేత



దామరగిద్దలో రైతులు సాగు చేసిన పశుగ్రాసం

దామరగిద్ద: రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకులకు ప్రోత్సాహకం అందజేస్తూ బాసటగా నిలుస్తుంది. రైతన్నలు పశుగ్రాసం కోసం అవస్థలు పడకుండా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాయితీపై పశుగ్రాసం విత్తనాలను అందజేస్తుంది. పాడి పశువులైన ఆవులు గేదెలతో పాటు కాడెద్దులు గల రైతులు సొంతంగా పశుగ్రాసం పెంచుకునేలా ప్రోత్సాహిస్తూ 75 శాతం సబ్సిడీతో విత్తనాలను పంపిణీ చేస్తుంది. దీంతో రైతన్నలు పశుగ్రాసం సాగు చేపట్టి కావాల్సిన వారికి విక్రయిస్తూ ఆదాయం కూడా ఆర్జిస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో అన్ని మండలాల్లోని పశువైద్య కేంద్రాలకు అవసరాన్ని బట్టి జీఎస్‌ఎచ్ 24 రకం, ఆఫ్రీకన్ టాల్ గ్రాస్ విత్తనాలను అందుబాటులో ఉంచింది. జీఎస్‌ఎచ్ 24 (జవార్) గ్రాస్ సీడ్ 992 (5 కేజీ) కిట్లను అందజేయగా ఆఫ్రీకన్ టాల్ (మేయిజ్) గ్రాస్ 628 కిట్లను సరఫరా చేసినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. కాగా దామరగిద్ద మండలానికి సీఎస్‌ఎచ్ మాత్రమే సరఫరా కాగా అవసరమైన రైతులకు ఆధార్, పట్టాదారు పాస్‌బుక్ ద్వారా పశు వివరాల ఆధారంగా అందజేస్తున్నారు.

75 శాతం రాయితీతో పంపిణీ

పశుసంవర్ధక శాఖ ద్వారా సరఫరా చేసిన పశుగ్రాసం విత్తనాలు 5 కేజీల బస్తా ధర రూ.439 కాగా 75 శాతం రాయితీ పై రూ. 143.50కు అందిస్తున్నారు. మండలంలో ఇప్పటి వరకు 44 మంది



విత్తన కిట్‌లను అందజేస్తున్న అధికారులు

రైతులకు అందజేసినట్లు వ్యవసాయ అధికారులు వెల్లడించారు. మిగతా రైతులకు కూడా త్వరలోనే తెప్పించి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాడి పశువులు గల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బయట కొనాలంటే అధికంగా వెచ్చించాల్సి రావడం.. ప్రభుత్వ చొరవతో తక్కువకే లభిస్తుండడంతో అన్నదాతలు, పశుపోషకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే సరిపడా అందించాలని కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న పశుగ్రామం విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే పలువురు రైతులకు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకొని విత్తనాలను అందజేశాం. మండలానికి సీఎచ్‌ఎస్ 24 రకం పశుగ్రాసం 5 కేజీల చొప్పున గల 44 కిట్స్ సరఫరా కాగా అవసరమైన రైతులకు అందించాం. స్టాక్ మళ్లీ వస్తే అన్నదాతలకు అందజేస్తాం.

–శ్రీనివాస్, పశువైద్యాధికారి, దామరగిద్ద

బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

దామరగిద్ద: మండలంలోని మొగుల్‌మడ్క గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఎస్‌బీఐ సేవలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మొగుల్‌మడ్కలో ఏర్పాటు చేసిన బ్యాంకు కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కాన్‌కుర్తి పరిధిలో ఉన్న 8 గ్రామాల ప్రజల సౌలభ్యం కోసం నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినందుకు బ్యాంకు అధికారులను అభినందించారు. రైతులు అలాగే స్థానిక ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,



ఎస్‌బీఐ నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తిపై దాడి అమానుషం

నారాయణపేట రూరల్: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై దాడిని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద నరసింహ ఖండించారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీహెచ్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎంఎస్, ఎంజేఎఫ్, ఏంఎల్‌ఎఫ్ అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన సీజేఐపై దాడిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని సంఘాల అభిప్రాయం సేకరించేందుకు సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 13న నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేప



మాట్లాడుతున్న నరసింహ

ట్టాలని, కలెక్టర్‌కు వినతి పత్రం అందించాలని సూచించారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు వెంకటయ్య, రవి, హనుమంతు, ప్రకాష్, తేజ, నరసింహ, చిన్నయ్య, అశోక్, కృష్ణ, బాలరాజు, అంజి పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

మక్తల్: సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు జి.నారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005లో అమలులోకి వచ్చిందని చట్టాన్ని ఆర్టీఐ యాక్టు సూచిస్తుందన్నారు. ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబు దారితనం పెంపొందించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తెచ్చినట్లు పేర్కొన్నారు.ఈ చట్టం ద్వారా ప్రభుత్వ పాలనకు సంబంధించిన వివరాలను పౌరులు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ శ్రీలత, ప్రిన్సిపాల్ దత్తురావు, నియోజకవర్గ ఇంఛార్జి సయ్యద్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి శంకర్‌లింగం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారాయణ

ఆర్టీఐతో అవినీతికి చెల్లు

ఆత్మకూర్: ప్రభుత్వం, ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న సమాచారం తెలుసుకోవడం అందరికి ఆర్టీఐ చట్టం అవకాశం కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు అన్నారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో 2005



ఆత్మకూరులో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సైదులు

సమాచారం హక్కు వారోత్సవాల్లో భాగంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భ్యాగ్యవర్ధన్‌రెడ్డి, టీజీ విశ్వేశ్వర్, రాఘవేందర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఏకే కురుమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద బోధకులతో 'ఉల్లాస్' విద్యనందించాలి

దామరగిద్ద: గ్రామాల్లో నిరక్ష్యరాస్యులైన వయోజనలకు ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం యుఎల్‌ఎల్‌ఏఎస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) వయోజన విద్య కార్యక్రమాన్ని చేపట్టిందని మండల విద్యాధికారి కృష్టారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఉల్లాస్' వయోజన విద్యపై ఆర్‌పీఎస్ కన్కప్ప బాల్‌రాజ్‌లు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సామాజిక చైతన్య కేంద్రాలను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో 8వ తరగతి ఆపై చదువుకున్న విద్యార్థులు పట్టభద్రులు, విశ్రాంత్ ఉద్యోగులు విద్యావంతులు సేవా భావంతో ముందుకు వచ్చే వారితో కేంద్రాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జీఎచ్‌ఎం సురేష్, ఏపీఎం అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలకు శిక్షణ కార్యక్రమం

ఊట్కూరు: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉల్లాస్ కార్యక్రమంపై వీఓఏలకు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ కృష్ణారెడ్డి

శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవి మాట్లాడుతూ.. దేశంలో 18 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు సంఖ్యాశాస్త్రం, జీవిత నైపుణ్యాలు నేర్పడానికి కేంద్రప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు అక్షరజ్ఞానం కల్పించాలన్నారు. అనంతరం వయోజనకులకు సంబంధించిన బుక్స్‌ను సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సీఆర్పీ బీమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణ



ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 69వ పాఠశాల స్థాయి క్రీడా సమాఖ్యలో భాగంగా అండర్–17 విభాగంలో బాలబాలికలకు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గుండుమాల్ జెట్పీహెచ్‌ఎస్ విజేతగా నిలువగా ధన్వాడ బాలికల జట్టు రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో నారాయణపేట విజేతగా నిలువగా ఉట్కూర్ రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ గాయత్రి, వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివకుమార్, డీవైఎస్ఓ వెంకటేష్‌శెట్టి క్రీడాకారులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



ధన్వాడ: మండలంలోని చికర్లగడ్డ తండాకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన హమ్మినిబాయ్, హామ్‌రా నాయక్, సంతోష్ నాయక్‌లు శుక్రవారం రాత్రి ఎంపీ డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎంపీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజ్, రాష్ట్ర నాయకులు ఉదయభాను, రాంచంద్రయ్య, ఉమేష్, గోవర్ధన్‌గౌడ్, మల్లయ్య, సురేందర్, అంజియాదవ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

మంచి ఆలోచనలతో మానసిక ఆరోగ్యం

నారాయణపేట: మానసిక అరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రిలో మానసిక అనారోగ్యం, మేధో వైకల్యాలున్న వ్యక్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ కౌన్సిల్ సభ్యుడు కే.లక్ష్మీపతి గౌడ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ మాట్లాడుతూ మానవాళికి మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. చిన్న పిల్లలకు సెల్‌ఫోన్ ఇవ్వొద్దని, సెల్‌ఫోన్లలో మంచి, చెడు రెండు ఉంటాయన్నారు. పిల్లలు చెడుకే ఎక్కువగా ఆకర్షితులయ్యే అవకాశం వారిని సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఎనిమిది మందిలో ఒకరు మానసిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. మంచి ఆలోచనాలతో పాటు పౌష్టికాహారంతో మానసిక అనారోగ్యం నుంచి బయటపడొచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యులు రాఘవేంద్ర, అజరా ఫాతిమా, హజముద్దీన్ మాలిక్, డాక్టర్ గోపాల్ రాథోడ్ అండ్ బాలయ్య పాల్గొన్నారు.



బీసీలను మోసం చేసిన ప్రభుత్వం



మద్దూరులో ధర్నా చేస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్: స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసలను మోసం చేసిందనిఅఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవోల ద్వారా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదని తెలిసి కూడా కాంగ్రెస్ బీసీలను మోసం చేసేందుకు కుట్ర పన్నిందని మండిపడ్డారు. బీసీల రిజర్వేషన్ల కొట్టివేయడంతో కాంగ్రెస్ పార్టీ కుటిల నీతి బట్టబయలైందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీర్ యాదవ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్త శుద్ది కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉండగానే కోర్టుకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

నారాయణపేట రూరల్: బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరంగా ఉందని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కెంచె శ్రీనివాసులు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. బీసీలను కేవలం రాజకీయ పావులుగా మాత్రమే వాడుకోవాలని కాంగ్రెస్ చూస్తుందని మండిపడ్డారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని, దానిని కప్పిపుచ్చేందుకే ఇటువంటి ప్రక్రియ చేపట్టి అందరినీ మోసం చేసిందన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

ధన్వాడ: బీసీలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేసి బీసీని ముఖ్యమంత్రి చేయాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత తూతు మంత్రంగా బీఓ తీసుకొచ్చారని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పూర్తి మద్దతు తెలుపుతుందని కానీ ఇందులో ముస్లింల కోసం 10శాతం రిజర్వేషన్లు కేటాయించడని మాత్రమే అడ్డుకుందన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమేష్, మండల అధ్యక్షుడు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న డ్రామా

ఆరు గ్యారెంటీల మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు ఆడుతుందని బీఆర్‌ఎస్ కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశ చూపి మోసం చేశారన్నారు. ఇది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకమని.. ప్రజలు దీనిని గమనిస్తున్నారని పంచాయతీ ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, చంద్రశేఖర్, శాంతి, శ్రీనివాసులుగౌడ్, రాజు, ఇర్ఫాన్, శ్రీనివాసులు, గండిరాజు పాల్గొన్నారు.

మద్దూరు: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసేందుకు ఇలాంటి జీవోలు తీసుకొచ్చిందని బీసీ సంఘం నాయకులు ఆరోపించారు. హైకోర్టు 42 శాతం రిజర్వేషన్లపై స్టే విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం మండల బీసీ సంఘం నాయకులు పట్టణంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశం ఏ మాత్రం లేదని విమర్శించారు. హైకోర్టులో రిజర్వేషన్ వీగిపోతుందని తెలిసి ఎన్నికలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించారు. కొత్తపల్లిలో కూడా బీసీ సంఘం ఆధ్వర్యంలో చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గోపాల్, శంకర్, రాములు, వెంకటయ్య, సాయిలు, బసప్ప, నారాయణ, నర్సింహా, నర్సింములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



ధన్వాడలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

గూడ్స్ వాహనాల్లో తరలిస్తే చర్యలు

నారాయణపేట: కూలీలు, చిన్న పిల్లలను గూడ్స్ వాహనాలలో రవాణా చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కూలీలను తరలిస్తున్న గూడ్స్ వాహనాలను పట్టుకొని ఆర్టీవోకు అప్పగించారు. అనంతరం మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలని, ప్రయాణికులను రవాణా సౌకర్యార్థం వినియోగించడం నేరమన్నారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటుందన్నారు. అలాగే ప్రజలు తమ ప్రాణాలను



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

పణంగా పెట్టి గూడ్స్ వాహనాల్లో ప్రయాణించవద్దని సూచించారు. సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, ట్యాక్సీలను వినియోగించుకోవాలన్నారు.

కబడ్డీ జట్టుకు ఎంపిక



అమరచింత: ఎస్‌జీఎఫ్ అండర్–14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న అమరచింత విద్యార్థులు జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్లు మధు, రవికిరణ్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన కబడ్డీపోటీల్లో పాల్గొన్న కావ్య, భవ్యశ్రీ, జీవిత, వినయ్, వెంకటేష్ చక్కటి ప్రతిభతో తమ క్రీడను ప్రదర్శించడంతో జిల్లా మొదటి బహుమతిని సాధించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన పలువురు విద్యార్తులు జిల్లా జట్టుకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

బీఏఎస్ నిధులు విడుదల చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: వివిధ ప్రైవేటు పాఠశాలల్లో బెస్టు అవైలబుల్ స్కీం ద్వారా చేదువుతున్న పేద విద్యార్థులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు పీయూలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిల్లులు రాకపోవడంతో పేద విద్యార్థులు అనేక రకాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లులు విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్‌కు సంబంధించి నిధులను కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని.. దీని ద్వారా హాస్టల్స్ నిర్వహణకు వార్డెన్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే అన్నివర్గాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవరాజు, రాజశేఖర్, శ్రీను, తిరుపతయ్య, నాగేందర్, యశ్వంత్ పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలి



మద్దూరు: పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ పగిలి నీరంతా వృథాగా పోతుంది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పోలీస్ స్టేషన్ దగ్గర హిటాచీతో పనులు చేస్తున్న క్రమంలో పైప్ లైన్ పగలడంతో నీరు 20 ఫీట్ల పైకి ఎగజిమ్మడంతో పరిసరాలంతా బురదమయంగా మారడంతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ పైప్‌లైన్ ద్వారానే మద్దూరు పట్టణంలోని మంచినీటి ట్యాంకులకు అలాగే ఖాజీపూర్, దమ్‌గాన్ పూర్, పర్సాపూర్, రెనివట్ల, పెదిరిపాడ్, మోనాపూర్, చెన్నరెడ్డి పల్లి ,అప్పిరెడ్డిపల్లి ,చెన్వార్ తదితర గ్రామాలకు నీటి సరఫరా అవుతుంది. అధికారులు స్పందించి పైపు లైన్‌కు మరమ్మతు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.